క్లుప్తంగా

భిక్షమయ్య గౌడ్‌ను విమర్శించే స్థాయి లేదు



మాట్లాడుతున్న గడ్డమీది పాండరీ

ఆత్మకూరు(ఎం): మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్యకు లేదని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బూడిద భిక్షమయ్యగౌడ్ భిక్షతో రాజకీయంగా ఎదిగి ఆయననే విమర్శించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈనెల 27న మండల కేంద్రంలోని పీఎస్ గార్డెన్‌లో నిర్వహించనున్న గౌడన్నల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, శ్రీనువాస్ గౌడ్, బబ్బూరి సుధాకర్, గూడ రవీందర్, గనగాని మల్లేశం, అయిలయ్య పాల్గొన్నారు.

డీకే శివకుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్‌లో చేరుతున్న అతహర్

భువనగిరిటౌన్ : వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వరంగల్ నుంచి హైదరాబాద్ వెళ్తూ భువనగిరిలోని వివేరా హోటల్ వద్ద ఆగారు ఈ సందర్భంగా అతహర్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరినట్లు అతహర్ తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్‌నారాయణపురం మండలంలోని మహ్మదాబాద్ సర్పంచ్ మల్లేపల్లి సునీత, ఆమె భర్త ప్రముఖ్‌రెడ్డిలు శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అదేవిధంగా తుంబాయితండాకు చెందిన పలు కుటుంబాలు ఎంపీపీ గుత్త ఉమాదేవి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ప్రేంచందర్‌రెడ్డి సర్పంచ్‌లు జగన్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లి గ్రామానికి చెందిన హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాను కప్పి సన్మానించారు. పైళ్ల శేఖర్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు రావుల లావణ్య శ్రీను, గోదాసు జంగయ్య, గోదాసు సీతయ్య, శ్రీన్‌రెడ్డి, నోముల ఉపేందర్‌రెడ్డి, నారి నరేశ్, వెంకటేశ్, శేఖర్, కుమార్, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గాదరి కిశోర్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

అడ్డగూడూరు : బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలెంల త్రివేణి, బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి, పూలపల్లి జనార్దన్‌రెడ్డి, బాలెంల రామకృష్ణ, బాలెంల జనార్దన్, అయోధ్య నరేందర్, అవినాష్, సురేష్, రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : ఇటీవల మృతిచెందిన మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దొనకొండ దుర్గయ్య కుటుంబాన్ని శుక్రవారం రాజీవ్‌స్మారక ట్రస్ట్ సభ్యులు పరామర్శించారు. అనంతరం రూ.15వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఎం.ఏ.ఖయ్యూం, సుర్వి నర్సింహ, కృష్ణ, నర్సింహ, యాదయ్య, మార్క్, జనార్దన్, లక్ష్మయ్య, సాగర్, సుక్కయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు న్యాయం

- భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరిటౌన్ : తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కేవలం శంకుస్థాపనాలకే బీఆర్ఎస్ పరిమితమైందన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, తంగేళ్లపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. పట్టణానికి చెందిని వివిధ పార్టీల నాయకులు శుక్రవారం కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో శెట్టి బాలయ్యయాదవ్, నాయకులు ఉన్నారు.

న్యాయవాదుల మద్దతు కోరిన కుంభం..

కుంభం అనిల్‌కుమార్ రెడ్డి భువనగిరి బార్ అసోసియేషన్ సభ్యుల మద్దతు కోరారు. మేనిఫెస్టోను వివరించారు.

కాంగ్రెస్‌లో చేరిక..

పట్టణానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నర్సింహస్వామి శుక్రవారం కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

కుంభంకు టీడీపీ నాయకుల మద్దతు..

కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు భువనగిరి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు కుందారపు కృష్ణాచారి తెలిపారు. ఆయన వెంట టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ బచ్చు శ్రీనివాస్, మండల ప్రెసిడెంట్ ఎర్రబోయిన రమేష్‌యాదవ్, బీసీ సెల్ సెక్రటరీ దూసరి చంద్రశేఖర్, రాము, బీరప్ప, శ్రీను, కనకరాజు ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి మండల భవన నిర్మాణకార్మిక సంఘం మద్దతు ఇస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. శుక్రవారం భవన నిర్మాణ కార్మికులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో తాపీ సంఘం మండల అధ్యక్షుడు చెరుకు నర్సింహ, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్, శోభన్‌బాబు, భాస్కర్, బాలయ్య, భిక్షపతి, దానయ్య, జంగయ్య, వెంకటేశ్, సురేశ్, కృష్ణ, రమేశ్ పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : కుంభం అనిల్‌కుమార్ రెడ్డికి హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళ



భువనగిరిటౌన్ : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : ఓటు అభ్యర్థిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సతీమణి కిరణ్‌జ్యోతి రెడ్డి

భువనగిరిలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

భూదాన్‌పోచంపల్లి : ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఈసారి భువనగిరి ఖిలాపై కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు శుక్రవారం కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ ఇన్‌చార్జ్ పక్కీరు మల్లారెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కాసుల అంజయ్య, దాసరి నర్సింహ, దయాకర్, దుర్గం బాబు, వెంకటేశ్, వార్డు సభ్యులు శ్రవన్ కుమార్, దిండు బాలరాజు పాల్గొన్నారు.

కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి కిరణ్ జ్యోతి శుక్రవారం పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశం, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, కౌన్సిలర్లు భానుమతివిష్ణు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు చరమగీతం పాడాలి

బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కుమారుడు శ్రీరాంరెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు ప్రకాశ్‌రెడ్డి, నార్లకంటి రాంరెడ్డి, ఇట్టమోని మహేశ్, కొండమడుగు భీమయ్య, పుట్టపాక రమేశ్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేశారు. అనంతరం మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, యుగేందర్‌రెడ్డి, శ్రీనివాస్, బాలనర్సింహ, బాబురావు, రాజు, బద్దం సంజీవరెడ్డి, నీరజ, రాములు, వెంకటేష్, మణిపాల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు తోడుదొంగలు

- మునుగోడు బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్ : మునుగోడు నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఇద్దరు తోడు దొంగలేనని బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి, లక్కారం, లింగారెడ్డిగూడెం, తాళ్లసింగారం, లింగోజిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండు వేర్వేరు కాదని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని అన్నారు. రాజగోపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలు ఇక్కడి నుంచి ఎమ్మెల్యేలుగా ఉండి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. సొంత ప్రయోజనాల కోసమే ఎమ్మెల్యే పదవిని వాడుకుని, వారి ఆస్తులను పెంచుకున్నారని ఆరోపించారు. తాను పుట్టిన గడ్డకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వస్తున్న తనను ఆదరించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటికే ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశమిస్తే ఎలాంటి అభివృద్ధి చేయని బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. మునుగోడు వెనుకబాటుకు కారణమైన పార్టీలకు స్వస్తి పలికి డబుల్ ఇంజన్ సర్కార్ కోసం కృష్ణారెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, బీజేవైఎం స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆలె చిరంజీవి, మున్సిపల్ అధ్యక్షుడు ఊడుగు వెంకటేష్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, జనసేన మండల, పట్టణ అధ్యక్షుడు పర్నె శివారెడ్డి, తొర్పునూరి లింగస్వామి, నాయకులు దాసోజు భిక్షమాచారి, ఉబ్బు భిక్షపతి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, నారెడ్డి అంజిరెడ్డి, బాతరాజు తరుణ్, నల్ల అంజయ్య, రమనగోని దీపిక, పిల్ల బుచ్చయ్య, అంజమ్మ, కడారి అయిలయ్య, ఊదరి రంగయ్య, తదితరులు ఉన్నారు.



చౌటుప్పల్ : లింగోజిగూడెంలో మాట్లాడుతున్న చలమల్ల కృష్ణారెడ్డి



ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

రాజాపేట : ఉపాధిహామీ పథకంలో ప్రతి కూలికి పనికల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం 13వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. 1ఏప్రిల్ 2022 నుంచి 31మార్చి 2023 వరకు మండలంలోని 23 గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధిహామీలో నిర్వహించిన పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రూ.3కోట్ల 7లక్షలు కూలీల కోసం, రూ.13కోట్లు మెటీరియల్‌కు మొత్తం రూ.3కోట్ల 20లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ శ్యామల, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి ఛండీరాణి, అసిస్టెంట్ మేనేజర్ ఆదిత్య, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఎంపీఓ దినకర్, అంబుడ్స్‌మెన్ వీరమల్లు, ఏపీఓ పరుశరాములు, ఈసీ కర్ణాకర్, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరును అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి

- బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్

బొమ్మలరామారం : ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులు దగాపడ్డారన్నారు. తెలంగాణ ఏర్పాటుతో కల్వకుంట్ల కుటుంబానికే నీళ్లు, నిధులు,నియామకాలు వచ్చాయన్నారు. హైదరాబాద్‌కు అతి చేరువలో ఉన్న బొమ్మలరామారం మండలంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. బొమ్మలరామారం మండలం గుంతలమయంగా మారిన రోడ్ల పరిస్థితిని చూస్తేనే గొంగిడి సునీత చేసిన అభివృద్ధి కనబడుతుందని విమర్శించారు. తనను గెలిపిస్తే ఐటీ కంపెనీలను తీసుకొస్తానన్నారు. కార్యక్రమంలో రంగారామా గౌడ్, కొలను చంద్ర శేఖర్ రెడ్డి, తిరుమల కృష్ణాగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మాదిరెడ్డి సుభాష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జగ్గర్ల ఆనంద్ గౌడ్, ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్ రెడ్డి, హన్మంతరెడ్డి, గణేష్, రాజనారాయణ రెడ్డి, విక్రాంత్ రెడ్డి, బాలకృష్ణ, నరేష్ చారి, రాంరెడ్డి, మధు, మల్లేష్, మహేష్, రవీందర్ రెడ్డి, రాము నాయక్, శ్రీకాంత్ నాయక్, నరేష్ నాయక్, బాలు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న పడాల శ్రీనివాస్

కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్ర ప్రగతి సాధ్యం

- మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నాంపల్లి : కేసీఆర్‌తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాంపల్లి మండలంలోని గానుగుపల్లి, మహ్మదాపురం, గట్లమల్లేపల్లి, తుమ్మలపల్లి, రేవల్లి, మేళ్లవాయి, ఫకీర్‌పూర్, సుంకిశాల, బండాతిమ్మాపురం, ముష్టిపల్లి, రాజ్యాతండా గ్రామాల్లో పాల్వాయి స్రవంతితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రైతు బంధు మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కాటం నర్సింహ, బల్గూరి విష్ణు, శ్రీరాంరెడ్డి, నాగులవంచ శ్రీలత, చెన్నయ్య, కవితయాదయ్య పాల్గొన్నారు.

ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలి

చౌటుప్పల్ : నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సంజయ్‌బాబు, బొంగు జంగయ్య, కౌన్సిలర్ ఎండి.బాబాషరీఫ్, నాయకులు ఊడుగు శ్రీనివాస్, శశిధర్‌రెడ్డి, ఖలీల్, ఊడుగు రమేష్, కానుగు శేఖర్, రవి, కిరణ్, మున్నా, రాజు, గణేష్ ఉన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలి



భువనగిరిరూరల్ : ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి శేఖర్‌రెడ్డి



భువనగిరి : పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న పైళ్ల శేఖర్‌రెడ్డి

- భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి

బీబీనగర్: భువనగిరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అన్నంపట్ల, గూడూరు, జైనపల్లి, యర్రబెల్లితండా, యాపగాని తండాల్లో శుక్రవారం నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి మరింత అభివృద్ధి జరిగేలా సహకరించాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ స్వప్న రాజశేఖర్‌గౌడ్, సర్పంచ్ బాలమల్లేశం పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేయాలని చూస్తున్న బీఆర్ఎస్, బీజేపీ

భువనగిరి రూరల్ : కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికల ముందు వచ్చి కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బీఎన్ తిమ్మాపురం, వడపర్తి, మన్నెవారి పంపు, హన్మాపురం, తాజ్‌పూర్, అనంతారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీ ఊడుత శారద ఆంజనేయులు, సామల వెంకటేష్, సర్పంచ్‌లు పాండు, మల్లికార్జున్, సురేష్, పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్‌రెడ్డిని మూడోసారి ఆశీర్వదించాలి

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని మూడోసారి ఆశీర్వదించాలని ఆయన కూతురు మన్వితరెడ్డి శుక్రవారం మండలంలోని దంతూర్, దోతిగూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, సర్పంచులు దోటి కుమార్, పగిళ్ల స్వప్న రాంరెడ్డి, ఎంపీటీసీ రావుల శ్రీదేవి, బోదాసు సత్తయ్య, ముద్దం శ్రీశైలం, ముత్యాల మహిపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఆయన సతీమణి వనీత మండలంలోని రేడ్లరేపాక, కంచనపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రేపాక అరుంధతి సందీప్, మాద శంకర్, సూర్యనారాయణ, మల్లికార్జున్, శ్రీనివాస్‌రెడ్డి, పాండు, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

భువనగిరి : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయని భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పబ్బు శ్రీనివాస్, బెలిదే శ్రీనివాస్, పంజాల రమేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎల్లంకి పూజితతో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ పల్సం రమేష్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్, నాగరాజు, గంగాధర్ రాములు, పబ్బు వెంకటరమణ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : ప్రచారం నిర్వహిస్తున్న పైళ్ల శేఖర్‌రెడ్డి కుమార్తె మన్విత రెడ్డి

భారీ మెజార్టీతో శేఖర్‌రెడ్డి గెలుపు ఖాయం

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, నాయకులు పబ్బు శ్రీనివాష్, బెలిదె శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సర్కార్‌తోనే రాష్ట్రం సుభిక్షం

- ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

తుర్కపల్లి : బీఆర్ఎస్ సర్కార్‌తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత అన్నారు. శుక్రవారం మండలంలోని మల్కాపూర్, పల్లేపహాడ్, రాంపూర్‌తండా, ముల్కలపల్లి, తిర్మాలపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, గ్రామాల్లో చెరువుల పునరుద్ధరణ చేసి వ్యవసాయాన్ని సుస్థిరం చేసిందన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే తుర్కపల్లి మండల కేంద్రంలో యువతకు ఉపాధి కోసం ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం చేపడుతున్నామని, ఇప్పటికే భూసేకరణ కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. నేడు చీకటిమామిడిలో జరిగే మంత్రి హరీష్‌రావు రోడ్డు షోను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీ వైస్‌చైర్మన్ బీకునాయక్, పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, ఎంపీటీసీ ప్రతిభారాజేశ్‌నాయక్, సర్పంచ్‌లు అమల బాలకృష్ణ, ఇమ్మడి మల్లప్ప, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, బిచ్చునాయక్, సురేశ్‌నాయక్, సరితరామోజీనాయక్, వాణిపరమేశ్, మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, పోగుల ఆంజనేయులు, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, రవీంద్రనాథ్‌గౌడ్, ఐలేశ్‌యాదవ్, శ్రీనివాస్‌నాయక్, యాకుబ్, రమేశ్, ప్రసాద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే రాష్ట్రం అంధకారమే

యాదగిరిగుట్ట రూరల్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం అంధకారమవుతుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వంగపల్లి, చొల్లేరు, మర్రిగూడెం, కాచారం, కమఠంగూడెం, ధర్మారెడ్డిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆలేరు అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే జరిగిందని, మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, బీఆర్ఎస్ నాయకులు సుధగాని హరిశంకర్‌గౌడ్, మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, కర్రె వెంకటయ్య, సర్పంచ్ తోటకూరి బీరయ్య, స్వామి, ఎంపీటీసీ రేపాక మౌనిక, జహంగీర్‌గౌడ్ ఉన్నారు.

రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే

యాదగిరిగుట్ట : రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం తుర్కపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పార్వతి భిక్షపతి, బరిగె వెంకటయ్య, సోమయ్య, మోటకొండూరు మండలం మాటూరుకు చెందిన నల్లమాస సాయిలు గౌడ్, అంబాల శ్రీనుగౌడ్, ఆదర్శ మహిళా సంఘం మండల అధ్యక్షురాలు సునీత, బీసీ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి శిరీష, యాదగిరిగుట్ట పట్టణ ఆటో యూనియన్ నాయకులు బోయ శ్రీను, చింతల శ్యామ్, దుబ్బాసి కృష్ణస్వామి, బొమ్మలరామారం మండలం మల్యాలకు చెందిన దిరావత్ భాస్కర్, గడ్డమీది హరీష్, కోవుల నరేష్, రాజాపేట మండలంలోని నర్సాపురం, పాముకుంట, ఆలేరు మండలం కొలనుపాకకు చెందిన సీనియర్ నాయకుడు రఘుపతిరెడ్డి, దూడల బాలయ్య, తుర్కపల్లి మండలం మాధాపూర్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.





తుర్కపల్లి : ఎన్నికల ప్రచారంలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న గొంగిడి సునీత



తుర్కపల్లి : ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి



యాదగిరిగుట్టరూరల్ : వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

'గూడూరు'ను గెలిపించేందుకు కృషి చేయాలి

బీబీనగర్: బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డిని గెలిపించి భువనగిరి ఖిలాపై కాషాయపు జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్‌సుందర్‌రావు కోరారు. శుక్రవారం మండలంలోని జమీలాపేట, గూడూరు గ్రామాల శక్తి కేంద్రాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎడ్డగట్టాలని అన్నారు. కార్యక్రమంలో జంగారెడ్డి, అశోక్, నర్సింగ్‌రావు,జంగారెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గూడూరు నారాయణరెడ్డిని గెలిపించాలని ప్రచారం

వలిగొండ : భువనగిరి బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఆ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బందారపు లింగస్వామి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వెల్లంకి మురళీ, జతిన్ ముఖర్జీ, శ్రవణ్, సతీష్, జయమ్మ, కళమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీవీ శ్యామ్‌సుందర్‌రావు

చేనేతలు రాజగోపాల్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలి

చౌటుప్పల్ : మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి చేనేతలు మద్దతు ఇవ్వాలని డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ కోరారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేనేత సహకార సంఘాలు, కార్మికులకు ప్రభుత్వం నుంచి రూ.300 కోట్ల రుణమాఫీ చేయించిన ఘనత రాజగోపాల్‌రెడ్డిదే అన్నారు. కరోనా కష్టంలో నియోజకవర్గంలోని ప్రతి చేనేత కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారని గుర్తుచేశారు. ఎన్నికలప్పుడే కేసీఆర్‌కు చేనేతలు గుర్తుకు వస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెయ్యి గుర్తుపై ఓటు వేసి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో చింతల వెంకట్‌రెడ్డి, తడక చంద్రకిరణ్, అబ్దుల్ రహీం, తడక అమర్ పాల్గొన్నారు.

కడియం రామచంద్రయ్యను గెలిపించాలని ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

అడ్డగూడూరు : బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి నర్సిరెడ్డి, బీజేపీ జిల్లా కో కన్వీనర్ కురాకుల వెంకన్న, ఏనుగు బీరుమల్లు, మారాటీ కుమారస్వామి, శ్రీశైలం పాల్గొన్నారు.